వాస్తవాలు పలుకు
DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 06-06-2026

## బాలికలకు కొత్త రెక్కలు

- ఎన్టీపీసీ జీఈఎం–2026 ఘన ముగింపు
- నెలరోజుల శిక్షణతో పెరిగిన ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాలు

4






# పూర్తి స్థాయిలో వరి ధాన్యాన్ని గోదాములో నిల్వ చేస్తాం

100% కొనుగోలు కేంద్రాల నుండి తరలించేందుకు చర్యలు.

3

- రైస్ మిల్లులు మరియు గోదాముల పరిశీలన.
- చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం .
- తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు.

పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి రోడ్డులో గల రైస్ మిల్లు గోదాంలో నిల్వచేసిన వరి ధాన్యాన్ని స్థానిక నాయకులతో కలిసి తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ...ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి కొనుగోలు సెంటర్ లో ఉన్నవరి ధాన్యం 98% తరలించామని పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో లారీల జాప్యం హమాలీల కొరత తో అక్కడక్కడ కొంతమేర మిగిలి ఉన్న ధాన్యాన్ని తరలించేందుకు పెద్దపల్లి, సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ అధ్యక్షులు భారీ, తిరుపతి, శ్రీనివాస్, సతీష్ లతో మాట్లాడి పెద్దపల్లి, సుల్తానాబాద్ సీఐలు ప్రవీణ్, రంజిత్ ఎస్ ఐ లు పోలీసులు, అధికారుల సహకారంతో పూర్తిస్థాయిలో తరలించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 6:

## పచ్చదనం పెంపే లక్ష్యంగా ఎన్టీపీసీ

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విస్తృత వృక్షారోపణ
- మియావాకి పద్ధతిలో 1,000 మొక్కల నాటకం

3



## పచ్చదనానికి ఆర్ఎఫ్‌సిఎల్ అంకితం

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వృక్షారోపణ
- సీఈఓ సంజీవ్ గులాటి ఆధ్వర్యంలో మొక్కల నాటకం

4





## చెట్టు నీడలో సందడి చేసిన చిన్నారులు

- **వేసవి సెలవులను ఆనందంగా గడుపుతున్న గ్రామీణ బాలలు**

**గోవిందరావుపేట, జూన్ 5(డిడి 9 వార్త)**

నేటి ఆధునిక కాలంలో మొబైల్ ఫోన్లు, టెలివిజన్లు, వీడియో గేమ్‌లకు అలవాటు పడుతున్న చిన్నారుల మధ్య గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఇప్పటికీ చెట్టు నీడలో కలిసి మెలిసి ఆడుకోవడం, సరదాగా గడపడం కొనసాగుతూనే ఉంది. గ్రామంలోని ఓ ఇంటి ఆవరణలో ఉన్న పెద్ద చెట్టు కింద చిన్నారులు, యువకులు గుమిగూడి ఉల్లాసంగా గడిపిన దృశ్యం అందరినీ ఆకట్టుకుంది. వేసవి సెలవుల నేపథ్యంలో పాఠశాలలు మూతపడటంతో పిల్లలు తమ స్నేహితులతో కలిసి రోజువారీ ఆటపాటల్లో పాల్గొంటున్నారు. ఇంటి ఆవరణలోని చెట్టు చుట్టూ చేరిన చిన్నారులు ఒకరితో ఒకరు ముచ్చట్లు చెప్పుకుంటూ, ఆటలు ఆడుతూ కాలక్షేపం చేశారు. కొందరు చెట్టు కొమ్మల వైపు ఆసక్తిగా చూస్తుండగా, మరికొందరు చెట్టు కింద కూర్చొని సేదతీరుతూ కనిపించారు. గ్రామీణ ప్రాంతాల్లో చెట్లు కేవలం నీడనిచ్చే వనరులు మాత్రమే కాకుండా, పిల్లలకు ఆటస్థలాలుగా, పెద్దలకు సమావేశ వేదికలుగా కూడా ఉపయోగపడుతున్నాయి. చెట్టు కింద గుమిగూడిన చిన్నారుల సందడి గ్రామీణ జీవన విధానానికి అద్దం పట్టేలా కనిపించింది. సాంకేతిక యుగంలోనూ ప్రకృతితో మమేకమై పిల్లలు ఆనందంగా గడపడం గ్రామీణ సంస్కృతిలోని ప్రత్యేకతను గుర్తు చేసింది.

గ్రామ పెద్దలు మాట్లాడుతూ, చిన్నారులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి ఇలాంటి సామూహిక ఆటలు, స్నేహపూర్వక వాతావరణంలో గడపడం వారి శారీరక, మానసిక వికాసానికి ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.



## బైక్ అదుపుతప్పి మైనర్ బాలుడు మృతి

**కన్నాయిగూడెం, జూన్ 05 (డిడి9 వార్త )**

వేసవి సెలవుల్లో అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో సరదాగా ఎంజాయ్ చేద్దామని వచ్చిన బాలుడు( 14)ద్విచక్ర వాహన అదుపుతప్పి మృతి చెందిన సంఘటన తుపాకులగూడెం మూల మలుపు వద్ద శుక్రవారం రోజున జరిగింది. స్థానిక ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి చెందిన హర్ష వర్ధన్ (14) తన అమ్మమ్మ వాళ్ళ ఊరు అయినటువంటి తుపాకులగూడెం రావడం జరిగింది. ద్విచక్ర వాహనం నేర్చుకునే ప్రయత్నంలో వాహనం అదుపుతప్పి చెట్టును బలంగా ఢీ కొనడంతో మృతి చెందటం జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్ట్ మార్టం నిమిత్తం ఏటూరునాగారం ప్రభుత్వ దవాఖానకి మృత దేహాన్ని తరలించినట్టు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి -- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

- **DFO కృష్ణ గౌడ్ ను శాలువా తో సత్కరించి,పూలమొక్కను బహుకరించిన పాయం.**



**మణుగూరు.జూన్ 5 (డి డి 9వార్త)**

అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) కృష్ణ గౌడ్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా ఒక పూల మొక్కను బహూకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రకృతి పరిరక్షణ అనేది ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు.

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో అటవీ శాఖ అధికారులు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం మాజీ సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, సారపాక సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇంగువ రమేష్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు

**బోనకల్,జూన్05,(డీడీ 9 వార్త):**



మండల నూతన తహసీల్దార్‌గా సిహెచ్ సుధాకర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బోనకల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.

మండల ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తూ, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు కోరారు.ప్రజలకు

అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన తహసీల్దార్ సేవా దృక్పథంతో పని చేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.తహసీల్దార్ మాట్లాడుతూ,ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, పార ప్రసాద్,బంధం నాగేశ్వరరావు,గుండుపనేని సుధాకర్ రావు,కాకాని శ్రీను,ఇటుకల శ్రీను,ఉద్దండు, ఏడుకొండలు,కనకయ్య మరిదు శేషు,జరుపల శివకృష్ణ,షేక్ బాజీ,విజయ్ టైగర్,అంతోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉదారపు వెంకటాద్రికి నివాళులు అర్పించిన ఉపాధ్యాయ సంఘ నాయకులు

**చింతకాని,జూన్ 05,(డీడీ9 వార్త):**



మండల యూటీఎఫ్ నాయకులు ఉదారపు నాగేశ్వరరావు తండ్రి ఉదారపు వెంకటాద్రి యొక్క దశదిన కార్యక్రమంలో జిల్లా మండల వివిధ ఉపాధ్యాయ సంఘ బాధ్యులు అధికారులు పాల్గొనీ నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సలాధి రామారావు,డిసిఇబి సెక్రటరీ కనపర్తి వెంకటేశ్వర్లు,టిఎస్ యూటీఎఫ్ జిల్లా బాధ్యులు రంజాన్,పారుపల్లి నాగేశ్వరరావు,వల్లంకొండ రాంబాబు ,పినపాక సురేష్,సామినేని నాగేశ్వరరావు, తోటకూరి శ్రీనివాసరావు,కిలారి సురేష్,అనిల్, ,రాజయ్య,పడిగల వెంకటేశ్వర్లు ,ప్రసాదు,కంచుమర్తి పుల్లయ్య, కరీముల్లా,హరిక్రిష్ణ,టి.వెంకటేశ్వరావు,బోనకల్ మండల బాధ్యులు రామకృష్ణ,రంగారావు,పీఆర్టియు బాధ్యులు కృష్ణమోహన్,ప్రభాకర్ రెడ్డి విజయభాస్కర్,అంబటి శాంతయ్య,మర్రి ప్రకాష్ మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# ప్లాస్టిక్‌కు గుడ్‌బై.. పచ్ఛదనానికి వెల్‌కమ్

- **ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆర్జీ-1 ఏరియా జీఎం కార్యాలయం**

**పెద్దపల్లి బ్యూరో, జూన్ 05 (డిడి9 వార్త):**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ1 ఏరియా జీఎం కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్జీ1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు 100 జనపనార (జూట్) సంచులు, 100 పండ్ల మొక్కలను పంపిణీ చేశారు.

"ప్రకృతి నుండి ప్రేరణతో.. వాతావరణం కోసం, మన భవిష్యత్ కోసం" అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జీఎం కార్యాలయ సమీపంలోని పార్కులో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ..., పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భూతాపం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అధిక సంఖ్యలో మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అత్యవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యావసర వస్తువుల కొనుగోలుకు జూట్ బ్యాగులను వినియోగించి ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎస్‌వోటు జీఎం చంద్రశేఖర్, ఏజెంట్ రమేష్, ఎన్విరాన్‌మెంట్ అధికారి వేణు, సీఎంఓఏఐ ప్రతినిధి క్రాంతికుమార్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్తి స్థాయిలో వరి ధాన్యాన్ని గోదాములో నిల్వ చేస్తాం

- **100% కొనుగోలు కేంద్రాల నుండి తరలించేందుకు చర్యలు.**
- **అధికారులు లారీ యజమాన్యాలతో చర్చించి రైస్ మిల్లులో గోదాంలో నిల్వ.**
- **రైస్ మిల్లులు మరియు గోదాముల పరిశీలన.**
- **చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం .**
- **తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు.**

**డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 6:**



పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి రోడ్డులో గల రైస్ మిల్లు గోదాంలో నిల్వచేసిన వరి ధాన్యాన్ని స్థానిక నాయకులతో కలిసి తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ...ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి కొనుగోలు సెంటర్ లో ఉన్నవరి ధాన్యం 98% తరలించామని పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో లారీల జాప్యం హమాలీల కొరత తో అక్కడక్కడ కొంతమేర మిగిలి ఉన్న ధాన్యాన్ని తరలించేందుకు పెద్దపల్లి, సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ అధ్యక్షులు భారీ, తిరుపతి, శ్రీనివాస్, సతీష్ లతో మాట్లాడి పెద్దపల్లి, సుల్తానాబాద్ సీఐలు ప్రవీణ్, రంజిత్ ఎస్ ఐలు పోలీసులు, అధికారుల సహకారంతో పూర్తిస్థాయిలో తరలించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. హమాలీల కొరత లేకుండా మరి కొంతమంది హమాలీలా తో మాట్లాడామని పెద్ద కల్వల సంతు, నరేష్ లు రాత్రి సమయంలో కూడా వారి సహకారంతో పూర్తిస్థాయిలో రెండు మూడు రోజులలో ధాన్యాన్ని లిఫ్ట్ చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, జూలపల్లి లలో అక్కడక్కడ కొన్నిచోట్ల మిగిలిపోయిన ధాన్యాన్ని రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో లిఫ్ట్ చేస్తామని తెలిపారు. కేరళకు రుతుపవనాలు తాగాయని త్వరితగతిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో తరలిస్తామని అలాగే మక్కాలను సైతం నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో కొనుగోలు చేపట్టామని అవి ఎక్కడికి తరలించాలో అక్కడికి తరలించామని తెలిపారు. ఇప్పటివరకు రైతుల ఖాతాలలో నాలుగు కోట్ల రూపాయలు జమ అయ్యాయని మిగిలిన రూపాయలు సైతం త్వరలోనే రైతుల ఖాతాలో జమ కానున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పలు గ్రామాల సర్పంచ్ లు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..







# రిక్షా కాలనీ కష్టాలకు చెక్.. రంగంలోకి దిగిన మేయర్!

- **యుద్ధప్రాతిపదికన మురుగునీటి సమస్య పరిష్కారం**
- **పట్టాలు, కరెంట్ కనెక్షన్లు, మౌలిక వసతులు కల్పిస్తామని హామీ**

**పెద్దపల్లి బ్యూరో, జూన్ 05 (డిడి9 వార్త):**

రిక్షా కాలనీని అన్ని సమస్యల నుంచి విముక్తి చేసి నివాసయోగ్యమైన కాలనీగా తీర్చిదిద్దుతామని రామగుండం మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 22వ డివిజన్ చైతన్యపురి కాలనీలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...., పేద ప్రజలు అధికంగా నివసిస్తున్న ఈ కాలనీ అభివృద్ధిలో వెనుకబడిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారంతో అర్హులందరికీ పట్టాలు, ఇంటి నంబర్లు, విద్యుత్ కనెక్షన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత వర్షాకాలంలో కాలనీ ముంపునకు గురైన నేపథ్యంలో ఈసారి ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మురుగు నీరు బయటకు వెళ్లేందుకు కచ్చా నాలా తవ్వించి, కాలువల్లో పూడిక తొలగించి నీటి పారుదల మెరుగుపరిచారు. అలాగే జేసీబీలు, ట్రాక్టర్ల సహాయంతో పిచ్చి మొక్కలు, పొదలు తొలగించి కాలనీ అంతటా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కన్నూరి భాగ్యలక్ష్మి శంకర్, కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# పచ్చదనానికి ఆర్ఎఫ్‌సిఎల్ అంకితం

- **ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వృక్షారోపణ**
- **సీఈఓ సంజీవ్ గులాటి ఆధ్వర్యంలో మొక్కల నాటకం**

**పెద్దపల్లి బ్యూరో, జూన్ 05 (డిడి9 వార్త):**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో వృక్షారోపణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ సంజీవ్ గులాటి, యూనిట్ హెడ్ ఎస్.కె. జిందాల్, జీఎం ప్రేమ్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగులు పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కల పెంపకం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.




# పాత జ్ఞాపకాలను గుర్తు చేసిన సీపీఐ రాజకీయ శిక్షణా శిబిరం

- **వేములవాడలో మాజీ ఏఐవైఎఫ్ నాయకుల ఆత్మీయ కలయిక**

**పెద్దపల్లి బ్యూరో, జూన్ 05 (డిడి9 వార్త):**

వేములవాడలోని మహా నందీశ్వర బ్యాంకెట్ హాల్‌లో నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఉమ్మడి కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యుల రాజకీయ శిక్షణా శిబిరం పాత జ్ఞాపకాలను గుర్తు చేసింది.

ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు పనిచేసిన శనిగరపు చంద్రశేఖర్‌తిరుమల, మాజీ సహచర నాయకులతో ఆత్మీయంగా కలుసుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే, మాజీ శాసనసభ పక్షనేత చాడా వెంకట్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గౌతం గోవర్ధన్ పాల్గొన్నారు.

అలాగే అప్పటి ఏఐవైఎఫ్ కార్యవర్గ సభ్యులు శనిగరపు చంద్రశేఖర్, బోయిని అశోక్, పైడిపల్లి రాజు, పంజాల శ్రీనివాస్, గోసిక మోహన్, సుతారి రాములు, ఇరుగురాల భూమేశ్వర్ తదితరులు ఒకచోట చేరి పాత ఉద్యమాల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

ఈ ఆత్మీయ సమావేశం పాత మిత్రులను మరోసారి కలిపి, ఉద్యమ జీవితంలోని అనుభవాలు, పోరాటాలు, విజయాలను గుర్తుచేసుకునే అవకాశాన్ని కల్పించింది. జ్ఞాపకార్థంగా అందరూ కలిసి ఫోటోలు దిగుతూ తమ అనుబంధాన్ని మరింత బలపరిచారు.






# పచ్చదనం పెంపే లక్ష్యంగా ఎన్టీపీసీ

- **ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విస్తృత వృక్షారోపణ**
- **మియావాకి పద్ధతిలో 1,000 మొక్కల నాటకం**

**పెద్దపల్లి బ్యూరో, జూన్ 05 (డిడి9 వార్త):**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం2026 సందర్భంగా ఎన్టీపీసీ సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, సంఘాల ప్రతినిధులు, గోల్డెన్ జూబిలీ మహిళా మండలి చిన్నారులు, కాంట్రాక్ట్ కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కార్యక్రమాలను ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన జీవన విధానం, ప్రకృతి సంరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన 'ప్రభాత్ ఫేరీ' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించగా, ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనకు ప్రాధాన్యత ఇస్తూ స్థానిక వ్యాపారులకు గుడ్డ సంచులు పంపిణీ చేశారు. అలాగే జెమ్ చిన్నారుల కోసం నిర్వహించిన చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో నిర్వహించిన సామూహిక వృక్షారోపణ కార్యక్రమంలో 200 మొక్కలను నాటగా, తెలంగాణ సీహెచ్‌పీ కోల్ భవన్ ప్రాంగణంలో మరో 100 మొక్కలను నాటారు. ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, సంఘాల ప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ యాష్ డైక్ ప్రాంతంలో మియావాకి పద్ధతిలో ప్రత్యేక వృక్షారోపణ కార్యక్రమాన్ని చందన్ కుమార్ సమంత ప్రారంభించారు. తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ అధికారుల సమక్షంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో 1,000 మొక్కలను నాటారు. మియావాకి పద్ధతి ద్వారా వేగంగా, దట్టంగా పెరిగే స్వయం సమృద్ధి అడవుల అభివృద్ధికి అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో మొత్తం 1,300 మొక్కలను నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, పచ్చదనం పెంపుదల పట్ల ఎన్టీపీసీ తన నిబద్ధతను మరోసారి చాటుకుంది.

ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని సమాజానికి అందించడంతో పాటు, భావితరాల కోసం ప్రకృతిని సంరక్షించాలనే సంకల్పాన్ని మరింత బలోపేతం చేసింది.



# అంబేద్కర్ విగ్రహం పునఃస్థాపనకు అనుమతి ఇవ్వాలని అదనపు కలెక్టర్ కు వినతి...

**మణుగూరు.జూన్ 5 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండల కేంద్రంలో గతంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని రాత్రికి రాత్రే తొలగించిన ఘటనపై దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. విగ్రహాన్ని తిరిగి అదే ప్రాంతంలో పునఃస్థాపన చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ విగ్రహం దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక అని, విగ్రహాన్ని తొలగించినప్పటి నుంచి దాదాపు పదిరోజులుగా వివిధ రూపాల్లో నిరసనలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ అంబేద్కర్ విగ్రహ పునఃస్థాపనకు జిల్లా యంత్రాంగం వెంటనే అనుమతి మంజూరు చేయాలని కోరారు. విగ్రహం ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు, నిబంధనలను పాటించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంలో అధికారులు సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జాయింట్ కలెక్టర్ సంబంధిత అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు దళిత సంఘాల నాయకులు తెలిపారు. బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కందుల కృష్ణార్జున రావు, మాజీ ఉప సర్పంచ్ భూక్యా చందూ లాల్, దళిత సంఘాల ప్రతినిధులు గద్దల నాగేశ్వర రావు, పాల్గొన్నారు.







# బాలికలకు కొత్త రెక్కలు

- **ఎన్టీపీసీ జీఈఎం–2026 ఘన ముగింపు**
- **నెలరోజుల శిక్షణతో పెరిగిన ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు**

**పెద్దపల్లి బ్యూరో, జూన్ 05 (డిడి9 వార్త):**

ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో నెల రోజులపాటు నిర్వహించిన గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జెమ్ -2026) కార్యక్రమం శుక్రవారం కాకతీయ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ముగిసింది. బాలికల సాధికారత, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపు లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.

కార్యక్రమం సందర్భంగా అతిథులకు పర్యావరణహిత మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన, ఎన్టీపీసీ గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెమ్ -2026లో విద్యార్థినులు పాల్గొన్న వివిధ శిక్షణ కార్యక్రమాలు, విద్యా విహారాలు, ప్రత్యేక కార్యక్రమాలకు సంబంధించిన వీడియోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జెమ్ విద్యార్థినులు ప్రపంచ పర్యావరణ దినోత్సవం నేపథ్యంగా నాటిక, జానపద నృత్యాలు, యోగా ప్రదర్శన, పంజాబీ నృత్యం, కరాటేనుంచాకు ఆత్మరక్షణ విన్యాసాలు, రాజస్థానీ నృత్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో




ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విద్యార్థినులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ కార్యక్రమం ద్వారా ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం పెరిగాయని పేర్కొన్నారు. ఎన్టీపీసీ అందించిన అవకాశానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జెమ్ విద్యార్థినులకు సర్టిఫికెట్లను అందజేసి సన్మానించారు. కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన సిబ్బందికి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ ప్రాజెక్టు హెడ్ చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ..., విద్యార్థినులు విద్య, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# అంతర్గాం మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నికైన - లగిశెట్టి రాకేశ్

- **ఉపాధ్యక్షులుగా యాదండ్ల సుమన్,ఎరోజు సత్యనారాయణ.**



**డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 6:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల అంతర్గాం మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన ఉప సర్పంచ్ ఫోరంల అధ్యక్షునిగా లగిశెట్టి రాకేష్, కార్యవర్గాన్ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లగిశెట్టి రాకేష్ మాట్లాడుతూ మండలంలోని ఉప సర్పంచ్‌లందరూ కలిసికట్టుగా సమావేశమై ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు

ఈ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు.నూతన కార్యవర్గ వివరాలు:

**మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన బాధ్యతలు స్వీకరించినవారి వివరాలు:**

అధ్యక్షుడుగా లగిశెట్టి రాకేశ్ (ఎగ్లస్పూర్ గ్రామం)

ఉపాధ్యక్షులుగా యాదండ్ల సుమన్ (ముర్ ముర్ గ్రామం), ఎరోజుసత్యానారయణ(సోమన్ పల్లి గ్రామం),ప్రధాన కార్యదర్శిగా కొండ మహేష్ (అంతర్గాం గ్రామం) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సమిష్టి కృషితో మండలాభివృద్ధే ధ్యేయం ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని ఉప సర్పంచ్‌లందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుంటూ మండలంలోని గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఉత్సాహంగా పాల్గొన్న ఉప సర్పంచ్‌లు ఈ ఎన్నికల కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి మద్దతు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడికి ,కార్యవర్గ సభ్యులకు ఉప సర్పంచులు శాలువలతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడికి కార్యవర్గ సభ్యులకు మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు,ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచులు కరివేద స్రవంతి పెద్దంపేట్, ఊసెట్టి ఉషారాణి టి టి ఎస్ అంతర్గాం, బొడ్డు ఉషారాణి గోలివాడ, గుమ్ముల శ్రీకాంత్ ఎల్లంపల్లి, చిలుక సాగర్ బ్రాహ్మణపల్లి, అయినవేణి అనసూర్య,ఆకెనపల్లి, బోండ్ల సురేష్ పొట్యాల, బియ్యాల శ్రీనివాస్ సీసంపేట, మేకల విద్యా కుందనపల్లి, కోయిలాల పోచమ్మ రాయదండి, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతి-నిధుల సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జారెఆదినారాయణ

**అశ్వరావుపేట:జూన్05(డిడి 9వార్త)**

అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్లు గ్రామ పంచాయతీ కోఆర్డినేటర్లు స్సోషల్ మీడియా ప్రతినిధులతో దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామంలో చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్ నందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ & ట్రాన్స్పోర్ట్ అథారిటీ కమిటీ మెంబర్ పెట్టం నవీన్ సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీ & కర్మాన్ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మహబూబాబాద్ కౌన్సిలర్ అంబాల శివకుమార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం పార్లమెంట్ ఇన్‌చార్జ్ వీరాపురం రామలక్ష్మణ్ హాజరై పార్టీ బలోపేతానికి అవసరమైన సూచనలు చేశారు ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించిన రోజువారీ స్థానిక అంశాలు ప్రజా సమస్యలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులను ప్రజలకు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా చేరవేయాలని సూచించారు అలాగే పీసీసీ ఏఐసీసీ కార్యక్రమాలు స్థానిక నాయకుల పర్యటనలు ప్రజా సమావేశాలు పార్టీ కార్యకలాపాలను ప్రజలకు చేరేలా రీల్స్ వీడియోలు గ్రాఫిక్స్ ల ద్వారా ప్రజల అభిప్రాయాలతో కూడిన కంటెంట్‌ను నిరంతరం రూపొందించి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు వాట్సాప్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడంలో భాగంగా మండలాల వారీగా బూత్ స్థాయిలో కమ్యూనికేషన్ గ్రూపులను ఏర్పాటు చేసి ప్రతిరోజూ పార్టీ సమాచారాన్ని క్రమబద్ధంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు ప్రతి సందేశం వాస్తవాల ఆధారంగా ఉండాలని విశ్వసనీయతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు తప్పుడు ప్రచారాలు దుష్ప్రచారాలను వెంటనే గుర్తించి వాస్తవ నిర్ధారణ చేసి ప్రజలకు సరైన సమాచారం అందించాలని నాయకులు సూచించారు ముఖ్యమైన అంశాలపై వెంటనే ఉన్నత స్థాయి నాయకత్వానికి సమాచారం అందించే విధానాన్ని పాటించాలని తెలిపారు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు అలాగే సోషల్ మీడియా ప్రతినిధులకు ప్రభావవంతమైన పోస్టుల తయారీ వీడియో ఎడిటింగ్ గ్రాఫిక్ డిజైన్ సోషల్ మీడియా చేరిక పెంపు కృత్రిమ మేధస్సు (AI) ఆధారిత కంటెంట్ తయారీ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు రాబోయే 30 రోజులలో అశ్వారావుపేట నియోజకవర్గ సోషల్ మీడియా నెట్‌వర్క్‌ను విస్తరించడం మండల మరియు బూత్ స్థాయి బృందాలను మరింత బలోపేతం చేయడం సోషల్ మీడియా ఫాలోవర్ల సంఖ్య మరియు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ప్రతిరోజూ కంటెంట్ పోస్టింగ్ మరియు నివేదికల సమర్పణను కచ్చితంగా అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజాసమస్యల పరిష్కారం ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించాలని నాయకులు పిలుపునిచ్చారు సోషల్ మీడియాకు సంబంధించిన అధికారిక అన్ని వెబ్సైట్లను సమర్ధవంతంగా నిర్వహించాలని కోఆర్డినేటర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐదు మండలాల అధ్యక్షులు మహిళా అధ్యక్షులు సర్పంచులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు







# పసర పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రవీందర్, ఆకస్మిక తనిఖీ

**గోవిందరావుపేట, జూన్ 5( డిడి 9 వార్త)**

పోలీస్ శాఖలో పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడం, రికార్డుల నిర్వహణను పటిష్టం చేయడం లక్ష్యంగా ములుగు డీఎస్పీ రవీందర్, పసర సీఐ దయాకర్ తో శుక్రవారం మధ్యాహ్నం పసర పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కేసు డైరీ (సీడీ) ఫైళ్లు, స్టేషన్ రికార్డులు, వివిధ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించి వాటి నిర్వహణ, నవీకరణ స్థితిని తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ విభాగం, ప్రజల ఫిర్యాదుల స్వీకరణ విధానం, సందర్శకులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆయుధాల గది (ఆర్మ్స్ రూమ్)తో పాటు భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసి, శాఖా మార్గదర్శకాల ప్రకారం ఆయుధాలు, సామగ్రి భద్రపరిచే విధానాన్ని సమీక్షించారు. స్టేషన్ పరిశుభ్రత, పరిపాలనా వ్యవహారాలు, రికార్డుల నిర్వహణపై కూడా ఆరా తీశారు. డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ రికార్డులను కచ్చితంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు సత్వర సేవలు అందించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ప్రజా మిత్ర పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో పోలీస్ సేవలపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడం, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడం, శాఖా పనితీరును మరింత సమర్థవంతం చేయడం లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీ సందర్భంగా పసర పోలీస్ స్టేషన్ సిబ్బంది హాజరై స్టేషన్ పరిపాలన, శాంతిభద్రతల పరిస్థితులపై ఉన్నతాధికారులకు వివరించారు.ఎస్సై తాజుద్దీన్‌ను నిబంధనల పాటింపుపై ఫాలో అప్ చేయాలని డీఎస్పీ ఆదేశించారు.



# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి పర్ణశాల వ్యాపారస్తుల చిరు సాయం

**జూన్ 5 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం ముసలమడుగు గ్రామంలో సోయం సీతమ్మ అనే బాధిత కుటుంబ నివాస గృహం షార్ట్ సర్క్యూట్తో గురువారం నాడు కాళీ బూడిదైనా విషయం పాఠకులకు విధితమే కాగా విషయం తెలుసుకున్న పర్ణశాల గ్రామానికి చెందిన వ్యాపారస్తులు సోయం సీతమ్మ కుటుంబానికి 7వేల రూపాయల నగదును పర్ణశాల సర్పంచ్ వాగే ఖాదర్ బాబు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గోసుల నాగేశ్వర రావు జొన్నలగడ్డ సూరిబాబు గౌరవరపు రాము మరియు ముసలిమడుగు గ్రామస్తులు పాల్గొన్నారు



## జాతీయ స్థాయి ఉత్తమ ప్రాజెక్టు అధికారి అవార్డు గ్రహీత ఐటీడీఏ పీవో బి. రాహుల్‌కు ఘన సన్మానం..

**మణుగూరు.జూన్ 5 (డి డి 9వార్త)**

గిరిజన సంక్షేమం, అభివృద్ధి మరియు సుపరిపాలనలో విశేష కృషి చేసి కేంద్ర ప్రభుత్వం నుండి జాతీయ స్థాయిలో "ఉత్తమ ప్రాజెక్టు అధికారి" అవార్డును అందుకున్న భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గారిని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకుని తిరిగి వచ్చిన రాహుల్ గారిని ఐటీడీఏ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి, విద్య, ఉపాధి, జీవనోపాధి మెరుగుదల కోసం ఐటీడీఏ పీవో రాహుల్ గారు చేపట్టిన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. భద్రాచలం ఐటీడీఏకు జాతీయ స్థాయిలో ఈ అవార్డు రావడం ఏజెన్సీ ప్రాంత ప్రజలందరికీ గౌరవప్రదమైన విషయమని పేర్కొన్నారు. గిరిజన సంస్కృతి పరిరక్షణకు గిరిజన మ్యూజియం ఏర్పాటు, భద్రగిరి మార్ట్ ద్వారా గిరిజన మహిళలు, రైతులకు మార్కెటింగ్ అవకాశాలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు, గిరిజన గోత్రాల చరిత్ర సేకరణ, క్రీడల ప్రోత్సాహం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలు వంటి కార్యక్రమాలు ఈ అవార్డుకు ప్రధాన కారణమయ్యాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొనియాడారు.

అనంతరం పీవో రాహుల్ గారు మాట్లాడుతూ, గిరిజన సంక్షేమం కోసం తాము చేస్తున్న కృషిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో అవార్డు ప్రదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బూర్గంపాడు ఉప సర్పంచ్ గుండె వెంకన్న, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఐటీడీఏ అధికారులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జిలుగులు పంపిణీ

**బోనకల్,జూన్ 05,(డీడీ9 వార్త) :** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు జిలుగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ హుస్సేన్,ఏఎంసి డైరెక్టర్ వంగల రామారావు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ రంగసాని రాఘవరావు,సొసైటీ సెక్రటరీ వెంకటేశ్వరావు,సొసైటీ డైరెక్టర్లు తాటికొండ అచ్చయ్య హాజరయ్యారు.



# అడవి బిడ్డల ఆవేదన

- అడవిబిడ్డలకు అందని తాగునీరు..
- భద్రాద్రి జిల్లాలో దయనీయ స్థితిలో మనుబోతులగూడెం, వేములూరు గ్రామాలు
- చెలిమలే దిక్కవుతున్న గిరిజనులు..
- వసతుల కోసం అధికారుల బాటలు పడుతున్న ప్రజలు





**అశ్వాపురం, మే 30 డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మనుబోతులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామాలు నేటికీ కనీస వసతులకు నోచుకోక అల్లాడుతున్నాయి. దట్టమైన అడవి, కొండలు, గుట్టల మధ్య జీవనం సాగిస్తున్న మనుబోతులగూడెం, వేములూరు గ్రామాల్లోని సుమారు 300 కుటుంబాల ప్రజలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయారు.

**చెలిమలే దిక్కైన వేసవి దాహం**

వేసవి కాలం వచ్చిందంటే చాలు, ఈ గ్రామాల్లో నీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చుతోంది. మిషన్ భగీరథ నీటి సరఫరా అందక, బోరుబావులు లేక ప్రజలు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. కొండల్లోని వాగుల్లో తవ్విన చెలిమల ద్వారానే నీటిని సేకరించుకుంటున్నారు. ఆ నీటిని బిందెలు, బకెట్లలో మోస్తూ సుమారు 2 కిలోమీటర్ల దూరం కాలినడకన ఇంటికి చేరుకోవాల్సి వస్తోంది. మల్లయ్య గుంపు (పిచికలపాడు) గ్రామంలోని 50 గిరిజన కుటుంబాల పరిస్థితి కూడా ఇలాగే ఉంది.

**రోడ్డు లేదు.. ప్రాణాలకు గ్యారెంటీ లేదు**

మండల కేంద్రానికి 28 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేదు. వేములూరు సమీపంలోని లోతు వాగుపై బ్రిడ్జి లేకపోవడంతో వర్షాకాలంలో ఈ గ్రామాలు బయటి ప్రపంచంతో సంబంధాలు కోల్పోతున్నాయి. అత్యవసర సమయంలో అంబులెన్స్ రావడం అసాధ్యంగా మారుతోంది. విష పురుగులు కరిచినా, జ్వరాలు వచ్చినా మణుగూరు, అశ్వాపురం పట్టణాలకు చేరుకోవాలంటే గిరిజనులు నరకం అనుభవిస్తున్నారు. ప్రభుత్వం , ప్రభుత్వ అధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాలి: సర్పంచ్ పోడియం పవన్ గ్రామాల దుస్థితిపై స్థానిక సర్పంచ్ పోడియం పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఎన్నోసార్లు ఎమ్మెల్యేకు, అధికారులకు మొరపెట్టుకున్నాం. ఇప్పటికైనా స్పందించి ఆర్ అండ్ బి రోడ్డు, బ్రిడ్జిలు నిర్మించాలి. మంచినీటి సమస్యను తీర్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి" అని ఆయన కోరారు. ఇకనైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తమ గోడు విని, తమ గ్రామాలను ఆదుకోవాలని గిరిజనులు వేడుకుంటున్నారు.

# అత్తాపూర్‌లో ఘోరం

- భార్యను స్క్రూడ్రైవర్‌తో పొడిచి చంపిన భర్త
- తేజస్వి నగర్‌లో అనుమానంతో ఘాతుకానికి ఒడిగట్టిన వాచ్‌మెన్
- తెల్లవారుజామున నిద్రిస్తున్న సమయంలో దాడి
- ఎంతమొత్తుకున్నా విడిచిపెట్టని కసాయి భర్త
- అనాథలయిన ఇద్దరు పిల్లలు
- కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**రాజేంద్రనగర్,జూన్ 05 డిడి 9 వార్త**

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తేజస్వి నగర్‌లో గురువారం తెల్లవారుజామున ఒక మహిళ దారుణ హత్యకు గురైంది.భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న ఓ భర్త,అత్యంత కిరాతకంగా స్క్రూడ్రైవర్‌తో పొడిచి చంపిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

**అనుమానమే పెనుభూతమై**

పోలీసుల కథనం ప్రకారం స్థానిక అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి తీవ్రంగా మద్యం వ్యసనానికి బానిసయ్యాడు. ఈ క్రమంలోనే తన భార్యపై అనుమానం పెంచుకున్నాడు. భార్య చుట్టుపక్కల ఇళ్లల్లో పాచి పనులు చేస్తూ,కష్టపడి కుటుంబాన్ని పోషిస్తోంది. అయితే,ఆమె పని ముగించుకుని ఇంటికి ఆలస్యంగా వస్తోందనే నెపంతో భర్త ప్రతిరోజూ గొడవ పడేవాడు.గురువారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో వారి మధ్య మరోసారి తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది.దీంతో ఆగ్రహానికి లోనైన భర్త,ఇంట్లోని స్క్రూడ్రైవర్ తీసుకుని భార్య మెడ,కడుపు భాగాల్లో పలుమార్లు బలంగా పొడిచాడు.తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది.

**అనాథలైన ఇద్దరు పిల్లలు**

మృతురాలు ఎంతో కష్టపడుతూ ఇద్దరు కుమారులను చదివించుకుంటూ కుటుంబ బాధ్యతలు మోస్తోందని, నిందితుడి అనుమాన పిచ్చికి ఇప్పుడు ఆ పిల్లలు అనాథలయ్యారని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. స్థానికుల సమాచారంతో అత్తాపూర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలంలో క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘోర ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

## భవిష్య భారత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**బోనకల్, జూన్ 05,(డీడీ9 వార్త) :**

ఎస్బిఐ వారి సహకారంతోటి భవిష్య భారత్ రాయనపేట గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ సేవ ప్రాజెక్టులలో భాగంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణం దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపి మొక్కలు నాటడం జరిగింది ప్రతి ఒక్కరు విధిగా ప్రపంచ పర్యావరణాన్ని కాపాడుకోవాలని సర్పంచ్ కర్నాటి రామ కోటేశ్వరరావు అన్నారు.రాయన్నపేట కలకోట చెరువు కుడి కాలవ కర్నాటి అనిల్ కుమార్ నుండి జీడుగు దణమూర్తి పొలం వరకు కాలువ పునర్నిర్మాణం మరమ్మత్తుల కోసం భూమి పూజ నిర్వహించడం జరిగిందిభవిష్య భారత్ వారు గ్రామాల్లో నిర్వహిస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సేవలు గురించి మేనేజర్ గుంజి శ్రీనివాస్ మాట్లాడారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ కర్నాటి రాంకోటేశ్వరావు,ఉప సర్పంచ్,మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్,భవిష్య భారత్ కోఆర్డినేటర్స్ చింతమాల పాపయ్య,సంచర్ల వెంకటేశ్వరావు రైతులు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.



# చిన్న గోల్కొండ 'ప్యాక్స్'లో కోట్ల రూపాయల గోల్‌మాల్?

- **ఖాతాదారుల సొమ్ము లూటీ?**
- **చైర్మన్‌తో పాటు పాలకమండలిపైనే తీవ్ర అనుమానాలు**
- **రైతుల కష్టార్జితం మింగేసి నాలుగు నెలలుగా ముఖం చాటేస్తున్న బోర్డు సభ్యులు**
- **చెప్పులు అరిగేలా తిరుగుతున్నా పైసా ఇవ్వరా?**
- **బ్యాంకు ముట్టడి,బాధితుల ఆగ్రహం**



**రాజేంద్రనగర్ జూన్ 05 డిడి 9 వార్త**

సామాన్య ప్రజలు,నమ్మకంతో దాచుకున్న కష్టార్జితానికి రెక్కలొచ్చాయా.? రైతుల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టారా.? అంటే అవుననే అనుమానాలు చిన్న గోల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS)లిమిటెడ్ బ్యాంకులో రేకెత్తుతున్నాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,రైతులు తమ భవిష్యత్తు అవసరాల కోసం,పిల్లల పెళ్లిళ్ల కోసం ఎంతో నమ్మకంతో దాచుకున్న కోట్ల రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్లు(FD),సేవింగ్స్ సొమ్ముపై ఇప్పుడు నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ మొత్తం వ్యవహారంలో బ్యాంకు చైర్మన్‌తో పాటు, పాలకమండలి,కమిటీ సభ్యుల,పాత్రపైనే డిపాజిట్ దారులు తీవ్రస్థాయిలో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**పాలకమండలి కనుసన్నల్లోనే భారీ స్కామ్?**

గత నాలుగు నెలలుగా ఖాతాదారులు తమ సొంత డబ్బుల కోసం బ్యాంకు చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా,రూపాయి కూడా ఇవ్వకుండా అధికారులు సిబ్బంది దాటవేస్తున్నారు. ఇదిగో ఇస్తాం,అదిగో ఇస్తాం ,అంటూ కాలయాపన చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని బాధితులు మండిపడుతున్నారు. బ్యాంకులో నిధుల దుర్వినియోగం జరిగిందని, చైర్మన్, పాలకమండలి సభ్యుల కనుసన్నల్లోనే ఈ భారీ స్కామ్ జరిగి ఉంటుందని ఖాతాదారులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.సంఘంలో జరిగే ప్రతి ఆర్థిక లావాదేవీకి, లోన్ల మంజూరుకు పాలకమండలి తీర్మానమే కీలకమని,అలాంటప్పుడు కోట్ల రూపాయల నిధులు దారిమళ్లాయంటే కమిటీ సభ్యులకు తెలియకుండా ఎలా జరుగుతుందని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రజా సొమ్ము మింగేశారా.?**
**నిలదీసిన బాధితులు**

బ్యాంకు అధికారుల, పాలకమండలి నిర్లక్ష్య వైఖరితో విసిగిపోయిన చుట్టుపక్కల గ్రామస్థులు, ఖాతాదారులు శనివారం భారీ సంఖ్యలో తరలివచ్చి చిన్న గోల్కొండ సహకార బ్యాంకును ముట్టడించారు. కార్యాలయం లోపలికి దూసుకెళ్లి అధికారులను, సిబ్బందిని గట్టిగా నిలదీశారు. "ప్రజల కష్టార్జితాన్ని మింగేశారా.? మా కోట్ల రూపాయల సొమ్ము ఏమైందో సమాధానం చెప్పాలి,లేదా బ్యాంక్ కు తాళం వేసి అందరి గుడ్డలూడదీస్తామని హెచ్చరించారు.సమాధానం చెప్పే వరకు కదిలేది లేదు" అంటూ బ్యాంకు ప్రాంగణంలోనే బైఠాయించి ఆందోళనకు దిగారు.చైర్మన్, పాలకమండలి సభ్యులు వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్న చిన్న గోల్కొండ ప్యాక్స్ బ్యాంకు కుంభకోణంపై సహకార శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని బాధితులు కోరుతున్నారు.చైర్మన్‌తో పాటు పాలకమండలిలోని బోర్డు సభ్యులు,సీఈఓ, సెక్రటరీల పాత్రపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమ సొమ్మును తమకు ఇప్పించకపోతే,పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు పెట్టడంతో పాటు, ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని బాధితులు హెచ్చరించారు.

# పుప్పాలగూడలో హైడ్రా భారీ ఆపరేషన్

- **రూ.30 వేల కోట్ల ప్రభుత్వ భూమికి రక్షణ**
- **200 ఎకరాల హెచ్ఎండీఏ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు**
- **250 కోట్ల సంవత్సరాల చరిత్ర కలిగిన రాతిగుట్టల సంరక్షణ**
- **హైకోర్టు ఆదేశాల మేరకు చర్యలు**
- **ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున ప్రకృతి పరిరక్షణకు హైడ్రా ముందడుగు**



**రాజేంద్రనగర్ జూన్ 05 డిడి 9 వార్త**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైడ్రా పుప్పాలగూడ ఖాజాగూడ సరిహద్దుల్లో భారీ ఆపరేషన్ చేపట్టి సుమారు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండల పరిధిలోని ఈ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ఆక్రమణల నుంచి కాపాడింది. మార్కెట్ విలువ ప్రకారం ఈ భూమి విలువ రూ.30 వేల కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు .ఈ ప్రాంతంలో 250 కోట్ల సంవత్సరాల చరిత్ర కలిగిన రాతిగుట్టలు,పురాతన రాతి నిర్మాణాలు,సహజ సిద్ధమైన పర్యావరణ సంపద ఉన్నాయి. వాటి పరిరక్షణ కోసం దశాబ్దాలుగా'సొసైటీ టు సేవ్ రాక్స్'సంస్థ పోరాటం కొనసాగిస్తోంది.ఈ నేపథ్యంలో హైకోర్టు 2019లో ప్రభుత్వ భూములకు హద్దులు నిర్ధారించి రక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఫెన్సింగ్ పనులు ఆలస్యం కావడంతో ఆక్రమణలకు అవకాశం ఏర్పడిందని 'సొసైటీ టు సేవ్ రాక్స్'ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.దీనిపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు రెవెన్యూ,మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించి ప్రభుత్వ భూమిని గుర్తించారు.అనంతరం శుక్రవారం ఫెన్సింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు.

రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు,454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మొత్తం 293.05 ఎకరాల్లో గతంలో 263.05 ఎకరాలను హెచ్ఎండీఏకు కేటాయించారు. ఓవర్‌ల్యాప్ సమస్యల కారణంగా 63.05 ఎకరాలను ప్రైవేటు వ్యక్తుల భూమిగా గుర్తించడంతో హెచ్ఎండీఏకు సుమారు 200 ఎకరాలు మాత్రమే మిగిలాయి. ఇదే భూమిని ప్రస్తుతం హైడ్రా రక్షణలోకి తీసుకుంది.హైడ్రా చర్యలతో చారిత్రక రాతిగుట్టలు, ప్రకృతి సంపద,ఆలయాలు ఉన్న ప్రాంతం ఆక్రమణల బారిన పడకుండా రక్షించబడిందని పర్యావరణ వేత్తలు,'సొసైటీ టు సేవ్ రాక్స్'ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.అలాగే సమీపంలోని భగీరథమ్మ చెరువు పునరుద్ధరణ పనులు పూర్తయితే ఈ ప్రాంతం ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు.



# ఈ నెల 07 వ తేదీన జరిగే కాంగ్రెస్ హటావో సింగరేణి బచావో సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ చేసిన ఏరియా టి బి జి కె యస్ నాయకులు..

**మణుగూరు.జూన్ 5**
**(డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర సిరుల మాగాణి సింగరేణి పరిరక్షణకై కేంద్ర తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ ఆధ్వర్యంలో ఈ నెల 07 వ తేదీన గోదావరిఖనిలో తలపెట్టిన కాంగ్రెస్ హటావో సింగరేణి బచావో సదస్సు గోడ పత్రిక ను టి బి జి కె యస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వి.ప్రభాకర రావు, మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు శుక్రవారం నాడు స్థానిక జయ శంకర్ సార్ టి బి జి కె యస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ దిశా నిర్దేశం, టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి నాయకత్వంలో సింగరేణి పరిరక్షణ పేరిట దశల వారి పోరాటాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని, అందులో భాగంగా ఈ నెల 07 వ తేదీన సాయంత్రం 04 గంటలకు గోదావరి ఖని లో గల శ్రీమయి కన్వెన్షన్ హాల్ నందు పెద్ద ఎత్తున సింగరేణి పరిరక్షణ కోసం సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి ఆర్ యస్ పార్టీ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు హాజరు కానున్నారని, ఆయన తో పాటు విశిష్ట అతిథిగా మాజీ మంత్రి, టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, ఆసిఫాబాద్ శాసన సభ్యులు కోవా లక్ష్మీ, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపిల్లి దివాకర రావు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హాజరు అవుతున్నారని సభ అధ్యక్షులుగా టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు,మిర్యాల రాజిరెడ్డి వ్యవహరించనున్నారని వారు తెలిపారు. సింగరేణి కార్మికులపై కాంగ్రెస్ కుట్రలు, తప్పుడు బొగ్గు నిల్వలు, సింగరేణి పై ఆర్థిక భారం, మెడికల్ బోర్డు రద్దు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ కుట్రలు, కేసీఆర్ పాలనలో ఇచ్చిన డిపెండెంట్ ఉద్యోగాలపై విజిలెన్స్ వేధింపులు, 54 వేల కోట్ల రాష్ట్ర ప్రభుత్వ బొగ్గు బకాయిలు, మారు పేర్లు,విజిలెన్స్ కేసుల పరిష్కారం, గైర్హాజర్ కార్మికుల అక్రమ డిస్మిస్ లు తదితర అంశాలపై సదస్సులో ప్రస్తావించనున్నారని సంస్థ ప్రగతి, కార్మిక సంక్షేమం,హక్కుల పరిరక్షణ కోసం టి బి జి కె యస్ చేసే పోరాటాలకు కార్మిక వర్గం అండగా నిలవాలని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, ఇజ్రాయిల్,మస్తాన్, బొద్దుల ప్రవీణ్ కుమార్,ఐ శంకర్, సివిల్. మోహన్ రావు,టంగుటూరి శ్రీనివాస్,బి బాలాజీ, డి సక్రు,ఏ శ్రీనివాస్, ఇసాక్,డి వెంకట్, థామస్ తదితరులు పాల్గొన్నారు.